సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 21 ఏప్రిల్ 2025 | పేజీలు 10

వచ్చిన నాటి నుండి నిత్యం వివాదాలు

# ఈఓ వ్యవహార శైలితో తమ్ముళ్లలో ముదురుతున్న చిచ్చు

ఓ వర్గానికి అరి చెయ్యి... మరో వర్గానికి మొండి చెయ్యి

ఉద్యోగిలా కాకుండా రాజకీయ నేతగా రాజకీయాలు.

ఇరువర్గాల మధ్య ఆజ్యం పోస్తూ (వేడుకలు చూస్తాడట)

పంచాయతీ అధిష్టానానికి చేసినా ఫలితం లేదంటూ ఓ వర్గం అవేదన



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట టీడీపీలో విభేదాలు చోటు చేసుకున్నాయా అంటే అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. పైకి అంతా బాగానే ఉందని పిస్తున్నప్పటికీ, లోలోపల మాత్రం టీడీపీ నాయకుల మధ్య తీవ్ర విభేదాలు చోటు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. గత సార్వత్రిక ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా పాలు నీళ్ళులా కలిసి పనిచేసిన తరువాత గెలిచిన కొంతకాలానికే తమ్ముళ్లమధ్య ఆధ్యిపత్య పోరు ఏర్పడటంతో ఉప్పు నిప్పులా రగిలిపోతున్నారు. ఆధ్యిపత్య పోరంటే రాజకీయ పదవుల కోసమో... వర్గ విబేధాలో అని అనుకుంటే మొదట ప్రజలే పప్పులో కాలేసినట్లే. వివరాల్లోకెళ్తే జిల్లాలోని మేజర్ పంచాయతీ అయిన రేణిగుంట గ్రామపంచాయతీకి ఓ రకమైన పేరుంది. అలాంటి ఈ పంచాయితీకి నేడు నిత్యం వివాదాలు, విమర్శలు పంచాయతీ కార్యదర్శి చుట్టు ప్రదక్షిణ చేస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శులా ఉండాల్సిన ప్రభుత్వ అధికారి పట్టణంలోని కొందరు తెలుగు తమ్ముళ్లతో కలిసి పరోక్ష

మిగతా 2లో

# క్రిస్ సిటీ కోసం పంట ధ్వంసం చేస్తున్న గుత్తేదారు

**తప్పులు కప్పి పుచ్చుకునేందుకే దౌర్జన్యం**

**రైతుల ఆవేదన**

**గూడూరు, మేజర్‌న్యూస్:** పండించే రైతుకు భూమితో ఉండే అనుబంధం.. ఆదేశాలు ఇచ్చే అహంకారులైన అధికారులకు ఏమి తెలుసు రైతు పడే మానసిక వేదన.. చేతి కొచ్చే పంట నిండు గర్భిణితో సమానం... పంటపై యంత్రాలతో ప్రతాపం చూపి పీకేస్తుంటే, ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో రైతులు ఆవేదన. తండ్రి స్థానంలో వున్న అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే బిడ్డ లాంటి పంటను కళ్లెదుటే తొక్కి పీకేస్తుంటే ఏమిచేయలేక పంటను కాపాడ లేక ఆ రైతు పడే బాధ.. పదిరోజుల్లో క్రిస్‌సిటీలో ఏమన్నా రాత్రికి రాత్రికి అద్భుతాలు చేసి కట్టడాలు ఏమన్నా నిర్మిస్తారా..? అధికారులకు అన్నదాతల ఆవేదన అర్థం కావడం లేదు. పరిహారం చెల్లించకుండానే పచ్చని పైర్లను దున్నేస్తున్న అధికారులు. క్రిస్ సిటీ పేరుతో భూములు కోల్పోయిన కొత్తపట్నం తమ్మినపట్నం పంచాయతీ పరిధిలో బాధితులకు పరిహారం ఇవ్వకుండా పచ్చని వేరుశనగ పైరు ధ్వంసం చేశారని ఆరోపించారు. మరి కొన్ని రోజుల్లో పంట కోసే వరకు ఆగాలని రైతులు విన్నవించుకున్నా పట్టించుకోని అధికారులు. క్రిస్‌సిటీ భూ పరిహారంలో భారీ గోల్‌మాల్ కారణంగానే అధికారులు తప్పులు కప్పి పుచ్చుకునేందుకే రైతులను వేధింపులకు గురిచేస్తు న్నారని విమర్శలు వచ్చిపడుతున్నాయి. పరిహారంలో వాటా ఇవ్వాలంటూ కొందరు అధికారులు రాబందుల్లా పీక్కు తింటున్నారంటున్న బాధితులు వాపోతున్నారు. ఇంతక ముందరే ఏపీఐఐసీ(ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్)కింద భూములు సేకరించిన ప్రభుత్వం, అదే భూములకు మళ్ళీ డబ్బులు ఇస్తున్న అధికారులు, పరిహారం ల్యాండ్ పొజిషన్‌లో వున్న వారికి ఇస్తే సంతోషం కానీ ఇక్కడే అధికారుల చేతివాటం, కోట్లలో ప్రభుత్వ ధనం పక్కదారి, అనేక మందికి వాటాలు అంటున్న స్థానికులు కొత్తపట్నం, తమ్మిని పట్నం పంచాయితీల పరిధిలో వందల ఎకరాలుకు ఇంకా పరిహారం అందలేదని అంటున్న బాధితులు, పరిహారం

మిగతా 2లో



# ప్రపంచం మెచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

జాతీయ బీసీ సంక్షేమ దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జ్ షణ్ముగం

5లో



# భగ్గుమంటున్న వంట గ్యాస్ మంట

**ప్రజలపై వంటగ్యాస్ ధరల వడ్డన**

**సిలిండర్‌పై రూ.50 పెంచుతూ నిర్ణయం సరికాదు**

**ఇప్పటికే నిత్యావసర ధరల పెరుగుదలతో ప్రజలు సతమతం**

**గ్యాస్ ధర పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల్లో అసహనం**

**జిల్లావ్యాప్తంగా సుమారు 4,5 లక్షల గ్యాస్ కనెక్షన్లు**

**గ్యాస్ డెలివరీ బాయ్‌స్ పైసల్‌కు డిమాండ్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర ధరలు, విద్యుత్ చార్జీల పెంపుతో ఇప్పటికీ సతమతమవు తున్న ప్రజలపై కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ బండ భారం మోపింది. గృహ అవసరాలకు వినియోగించే 14.2కిలోల ఎన్పీజీ గ్యాస్ సిలిండర్ ధరను ఎట్టికెలకు రూ.50 పెంచుతూ నిర్ణయం తీసుకుంది ఈ పెంచిన ధర ఈనెల నుంచి అమల్లోకి వస్తుందని ఇందన, చమురు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ స్పష్టం చేయడంతో అటు ప్రజల్లో ఇటు ప్రతిపక్ష రాజకీయ పార్టీల్లో గ్యాస్ మంటలు వేడెక్కుతున్నాయి. ధరల పెంపుతో ప్రస్తుతం తిరుపతి జిల్లాలో ఇది వరకు రూ.839 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెరిగి రూ.889కు చేరింది ఇది కేవలం సాధారణ వినియోగ దారులకే కాకుండా ఉజ్వల పథకం లబ్దిదారులకు సైతం వర్తింపచేశారు. ఈ పరిణామం సాధారణ, ముధ్య తరగతి కుటుం బాల్లో ఆందోళన నింపుతోంది. ఇప్పటికే నిత్యావసర ధరలు పెరిగాయి. విద్యుత్ ఛార్జీల బాదుడు కొనసాగుతోంది అలాంటి సమయంలో గ్యాస్ ధర పెరగడాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు.

**రోజుకు ప్రజలపై లక్షలు రూపాయలు భారం...**

తిరుపతి జిల్లావ్యాప్తంగా 3 ప్రధాన కంపెనీలు, కొన్ని ఏజెన్సీల ద్వారా జిల్లా వ్యాప్తంగా లక్షల సంఖ్యలో గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రతి రోజూ వేల సంఖ్యలో వరకు వంట గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేస్తున్నట్టు సమాచారం సీలిండర్ పై రూ.50 పెంపుతో రోజుకు సుమారు 4లక్ష పైనే వినియోగ దారులపై ఆధనపు భారం పడుతోంది. ఈ లెక్కన నెలకు రమారమిగా 1కోటికి పైన ప్రజలపై అదనపు భారం పడుతుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాలకు, దారిద్ర వ్యరేఖకు దిగువన ఉన్న వారికి ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్, స్టవ్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద జిల్లాలో వేల సంఖ్యలో గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారు. ప్రస్తుత ఈ పెంపు వారికి కూడా వర్తింప చేశారు. గ్యాస్ సిలిండర్ పై ఒకేసారి రూ.50 ధర పెంచడం దారుణమని మధ్యతరగతి కుటుంబాలకు ఇది చాలా ఇబ్బం దికర పరిస్థితిగా మారింది సామాన్య కుటుంబాలు ఏడానికి రూ.600

మిగతా 8లో



## అట్టహాసంగా నవ యుగ పురుషుడి జన్మదిన వేడుకలు

**పోటెత్తిన డాలర్స్ అధినేత అభిమాన త్రయం**

**డాలర్స్ గ్రూప్ అధినేత అభిమానుల ఆధ్వర్యంలో తిరుపతిలో 500 మందికి అల్పాహారం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** డాలర్స్ గ్రూప్ అధినేత, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి.దివాకర్ రెడ్డి అభిమానులు ఆదివారం నవయుగ పురుషుడు సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. వైకుంట పురం సర్కిల్ వేదికగా జరిగిన బాబు జన్మదిన వేడుకలలో సుమారు 500 మందికి పైగా దివాకర్ రెడ్డి అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి జై చంద్రబాబు నినాదాలతో హోరెత్తించారు. సుమారు 500 మందికి పైగా పేదలకు పెద్ద ఎత్తున అల్పాహార కార్యక్రమం నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వారు మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం సీఎం చంద్రబాబు నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగేలా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. తమ అభిమాన దైవం డాక్టర్ సి దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధికి సైనికులుగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



## అసోసియేషన్ సభ్యులకు వైద్య ఆరోగ్య సేవలు అందిస్తాం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి క్లాత్ రెడీమేడ్, మర్చంట్ అసోసియేషన్ సభ్యులకు పాలకవర్గ సభ్యులకు, తమ సిబ్బందికి వైద్యఆరోగ్య సేవలు అందించడానికి కృషి చేస్తామని ఆ సంఘ అధ్యక్షులు అముదాల ప్రభాకర్ తెలిపారు ఆదివారం స్థానిక ఇంటర్నేషనల్ హోటల్లో నిర్వహించిన నూతన కార్యవర్గ ఎంపిక సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తమ అసోసియేషన్‌లో సభ్యులుగా చేరడానికి ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కార్యవర్గం సభ్యుల సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ క్లాత్ రెడీమేడ్ అసోసియేషన్ సంఘ సభ్యులు తమ వ్యాపారంలో దిన దిన అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కోశాధికారి సాగర్, ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్, జగదీష్, సుబ్రహ్మణ్యం, రాము, అజయ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పరంధమయ్య, హరిబాబు, కృష్ణయ్య, కార్యనిర్వహక సభ్యులు హేమాద్రి, జనార్ధన్, ముని, ప్రత్యేక ఆహ్వానతులు రామ్మూర్తి విద్యాసాగర్, రమణారెడ్డి పాల్గొన్నారు.



## ఓం శుపధం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలోస్థానిక భవాని నగర్ లో ఉన్న మయూర స్వీట్ దగ్గర ఉన్న ఓం శుపధం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆదివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ. డాక్టర్ గురుమూర్తి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి, వన్ని కుల క్షత్రియ సంఘం చైర్మన్ సి.ఆర్ .రాజన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. బాలకృష్ణ నాయక్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్. శిరీష, ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ టి విటల్ మోహన్, డాక్టర్ కె సుభాషిని, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిలోని వైద్యులు ప్రముఖులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు అశోక పిల్లర్ సెంటర్‌లో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను మండల టిడిపి కమిటీ ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు వచ్చినటువంటి అభిమానులకు కేకును పంచిపెట్టారు. మండల పార్టీ కన్వీనర్ దువ్వూరు మధుసుధన్ రెడ్డి మాట్లాడుతూ పేదల ప్రభుత్వం టిడిపి పార్టీ అని, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కోట శ్రీనివాసులు, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి సభ్యులు ప్రమీల, తిరుమూరు శ్రీనివాసరెడ్డి, ద్వారక నాథరెడ్డి, హరీష్ నాయుడు, గంగాధర్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, నెల్లిపూడి టిడిపి పార్టీ నాయకుడు ఏం బేటి పోలయ్య, కుంభాల రమణయ్య, మోహన్ నాయుడు, గోపి నాయుడు, దారా సుబ్బారావు, వాకాడు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్ సిటీ కోసం పంట ధ్వంసం చేస్తున్న గుత్తేదారు

(మొదటిపేజీ తరువాయి)

అందకుండానే చేతికొచ్చిన పంట నాశనం చేస్తున్నారని ఆవేదన. కోట మండలం కొత్తపట్నం పంచాయతీ పరిధిలో క్రిస్ సిటీ పేరుతో ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చెందుతున్న క్రమంలో దీనికి సంబంధించి వేల ఎకరాల భూములు సేకరిస్తున్న ప్రభుత్వం భూములు కోల్పోయిన బాధితులకు అందించే భూ పరిహారంలో అనేకమందికి ఇంకా నష్టపరిహారాన్ని ఇవ్వలేదని తాము సాగు చేసుకుంటున్న చనగ పంట మరికొన్ని రోజుల్లో చేతికి వస్తుందని ఈ రోజు అధికారులు హడావిడిగా ట్రాక్టర్లతో పచ్చని పంటను దున్నేసారని అడ్డుకోబోతే పై అధికారుల ఉత్తర్వులు అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తమకు రావలసిన నష్టపరిహారం చెల్లించి భూములు తీసుకుంటే ఎటువంటి అభ్యంతరం లేదని మరికొన్ని రోజులు ఆగితే వేరు శనగ పంట చేతికి వచ్చేస్తుందని చెప్తున్నా వినకుండా తల్లి లాంటి పచ్చని పంటను యంత్రాలతో నాశనం చేయడంతో ఎంతోమంది రైతులు తీవ్ర ఆవేదనకు చెందుతున్నారు. క్రిస్ సిటీ భూముల సేకరణ దగ్గర నుంచి భూ పరిహారం అందించే ప్రక్రియలో తీవ్ర అవినీతి జరిగిందని భూ పరిహారం ఇవ్వాలంటే తమకు కమిషన్ ఇవ్వాలని కొందరు అధికారులు తమను వేధిస్తున్నారని స్థానిక రైతులు వాపోతున్నారు. ఇప్పటికే 80 కోట్ల రూపాయలు క్రిస్ సిటీ లో భూములు కోల్పోయిన వారికి ఇచ్చేందుకు అధికారులు సిద్ధం కాగా ఇందులో భారీగా కమిషన్ లు, అడ్డదారుల్లో కొందరు అధికారులు చేతివాటం చూపేందుకు సిద్ధం అయినట్టు స్థానికులు చెబుతున్నారు. క్రిస్ సిటీకి సేకరించిన భూములలో అధికారుల అవకతవకలను కప్పిపుచ్చుకునేందుకే రైతులను భయభ్రాంతులకు గురి చేసేందుకు ఈ విధమైన చర్యలకు దిగుతున్నారు. పరిహారం పెంపు నుంచి అన్నీ హడావుడి ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఆ భూముల ను నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమకు న్యాయం చేయాల్సిన అధికారులు దౌర్జన్యం చేయించడం ఎంత వరకు సబబేనా ప్రశ్నిస్తున్నారు. దీనిపై తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## టీడీపీ సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి భరోసా

**ఓజిలి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి భరోసా లభిస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల కన్వీనర్ యద్దల ధనుంజయ రెడ్డి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పంపిన తెలుగుదేశంపార్టీ సభ్యత కార్డులను, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, సూచనల మేరకు రాజుపాలెం గిరిజన కాలనీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల కన్వీనర్ యద్దల ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ సభ్యత కార్డులను నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు.



మాజీ మండల కన్వీనర్ యద్దల ధనుంజయ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డ్ స్థాయిలో చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై విశ్వాసం ఉంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా తెలుగుదేశం పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల, గ్రామ, వార్డు స్థాయిలో గల నాయకులందరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీని పండుగ వాతావరణంలో ప్రతి ఒక్కరికి పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.పార్టీ సభ్యత నమోదు తీసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యద్దల ధనుంజయ రెడ్డి,పి. సురేంద్ర రెడ్డి, ఓజిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, రాజుపాలెం ఆయకట్టు ప్రెసిడెంట్ శ్రీపతి ఏడుకొండలు వి.గోపాల్ రెడ్డి,బి. శ్రీనివాసులు రెడ్డి, అశోక్, శ్రీను, శ్రీహరి, వెంకటేష్, రాజుపాలెం తెలుగుదేశం పార్టీ యువత తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈఓ వ్యవహార శైలితో తమ్ముళ్లలో ముదురుతున్న చిచ్చు

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాలకు తెరలేపుతున్నాడని ప్రతిపక్ష పట్టణ నాయకులు, కార్యకర్తలు కాకుండా సొంత పార్టీ తెలుగు తమ్ముళ్లే ఆరోపిస్తున్నారు.

**ఓవర్గం తమ్ముళ్లు ఆవేదన...** గడిచిన ఐదేళ్లలో పార్టీ కోసం తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టాలు త్యాగాలు చేసిన మాకు పంచాయతీ కార్యాలయంలో గెలిస్తే మేము చెప్పిన కనీస పనులు కూడా చేయకుండా వ్యవహరిస్తున్నాడని కొందరి తెలుగు తమ్ముళ్లు ఆవేదన. గతంలో కూడా " సూర్య దినపత్రిక ప్రచురించింది " పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి వర్సెస్ తమ్ముళ్లు." ఓ నాయకుడికి చేసిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించకుండా పంచాయతీ చుట్టూ తిప్పించుకోవడం ఏంటి అంటూ గొడవ పడిన సందర్భం. బాధ్యతగా ప్రభుత్వ విధులు నిర్వహించాల్సిన పంచాయతీ కార్యదర్శి ఇలా మా తెలుగు తమ్ముళ్లలో చిచ్చు పెట్టడం ఏంటని ఆగ్రహిస్తున్నారు.

**ఇరువర్గాల మధ్య ఆజ్యం పోస్తూ.. (వేడుకలు చూస్తాడట.)**

పట్టణ పరిధిలో ఎన్నికల సమయంలో ఒక వర్గంగా ఉన్న తెలుగు తమ్ముళ్లు ఈ కార్యదర్శ రాకతో రెండు వర్గాలకు విడిపోవడంతో ఓ వర్గాన్ని హక్కున చేర్చుకుంటూ మరో వర్గానికి మొండి చేయి చూపుతూ కొందరికి మాత్రమే చేయాల్సిన పనులు చేస్తూ పాలన సాగిస్తున్నారని పంచాయతీల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

**పంచాయతీ పాలకుల ఆవేదన...** గత ప్రభుత్వ హయాంలో జెసిబి పనులకు అనధికారి బిల్లులు పెట్టుకున్నామని ప్రస్తుత అధికార పార్టీ నాయకులకు చెప్పిన కార్యదర్శి ఇప్పుడు ఏ ప్రాతిపదికన సుమారు 23 సార్లు జెసిబి బిల్లులు పాస్ చేసి చెల్లించినారని, ప్రశ్నిస్తున్నారు.గడిచిన ఈ ఎనిమిది నెలల కాలంలో శానిటేషన్ , బ్లీచింగ్ సామాగ్రి ఎవరికీ ఇచ్చారు, ఎలా ఇచ్చారు, అంటూ ప్రశ్నిస్తున్నారు. లేక పంచాయతీ నిబంధనల మేరకు టెండర్ రూపంలో ఇచ్చార, అని వాస్తవంగా పంచాయతీ పనులకు రూ.10,000ల వరకూ బిల్ పంచాయతీ అధీనంలో ఉంటుంది, అంతకు మించి బిల్లు అయితే టెండర్ పిలవాలని పంచాయతీ చట్టంలో ఉంటుంది అదేమీ పాటించకుండా ఇష్టను సారంగా ఈఓ వ్యవహిస్తున్నాడు అని వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. లేకపోతే పంచాయతి పాలకమండలి సభ్యులు ప్రశ్నించిన ప్రశ్నలకు ఆధారాలు చూపమని బోర్డు సభ్యులు ప్రశ్నిస్తున్నారు.



**పనిచేయించాల్సిన అధికారే సిబ్బందిపై నెపం...** పట్టణంలో ఉన్న ఐదు గ్రామ సచివాలయులకు ఉన్నత అధికారిగా ఉన్న కార్యదర్శి సచివాల సిబ్బంది చేత పని చేయించుకోకపోవడంలో విఫలమై విమర్శలు ఎదుర్కొంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వేల కార్యక్రమంలో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాల్సిన అధికారి తూతూ మంత్రంగా వ్యవహరిస్తూ ఉన్నత స్థాయి అధికారులు అడిగినప్పుడు మాత్రం గ్రామ సచివాలయ సిబ్బందిపై నెపం నెట్టుతున్నాడు అంటూ క్రింది స్థాయి సచివాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నత అధికారులు అండదండ...** పంచాయతీలో నిత్యం విమర్శలు, పిర్యాదులు ఎదుర్కొంటూన్నప్పటికీ జిల్లా మరియు మండల ఉన్నత అధికారులు, ఎంపీడీవో, ఈఓ.పిఆర్ అండ్ ఆర్డీ పట్టించుకోకపోవడమే ఈ కార్యదర్శికి ఉన్నతాధికారులు అండదండలు ఏ రకంగా ఉన్నాయో పంచాయతీ ప్రజలకు అర్థం చేసుకోవచ్చు. వాస్తవంగా పంచాయతీ కార్యదర్శికి విధుల నిర్లక్ష్యం, అలసత్వం విషయంలో సుమారు "ఆరుసార్లు షోకాస్ నోటీసులు" ఇచ్చినట్టు సమాచారం. ఇన్ని షోకాజ్ నోటీసులు ఇచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంలో ఉన్నత అధికారులు ఏ స్థాయిలో ఈయనపై అండదండలు చూపుతున్నారో అర్థమవుతుంది. ఈ కథనంపై ఎంపీడీవో విష్ణు చిరంజీవిని చరవాణిలో వివరణ కోరగా గతంలో ఆరుసార్లు షోకాస్ నోటీసులు ఇచ్చిన మాట వస్తావమే ఘటనకు సంబంధించి ఇకపై ఉన్నతాధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జైన సేవామండల్ చే కంటి వైద్యశిబిరం

**గూడూరు, మేజర్‌న్యూస్:** జైన్ సేవా మండల్ సహకారంతో చెన్నై మహా వీర్ క్లబ్ 1200వ ఉచిత కంటి వైద్యశిభిరం నిర్వహించారు. ఆది వారం గూడూరు పట్టణంలోని డీఎస్ఆర్ కమ్యూని టీ హాలులో నిర్వహించిన ఈ కంటి వైద్య శిభిరం లో వందలాది మంది పట్టణ ప్రజలు పాల్గొని కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. తిరుపతి ఎస్వి అరవింద్ కంటి హాస్పిటల్ వైద్యులు కంటివైద్య పరీక్షలు నిర్వహించి, మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. అవసరమైన వారిని గుర్తించి ఉచిత కంటి ఆపరేషనులు చేసేందుకు తిరుపతికి తీసుకెళ్లారు.



## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు:ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు75వ జన్మదిన వేడుకలు



ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కేక్ కట్ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు చేసుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఆస్పత్రి లో పండ్లు, రొట్టెలు పంచారు. అన్నదాన కార్యక్రమం, అనాధ పిల్లలకు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం చేశా. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాస్ రావు, శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీం, వెంకటేశ్వర్లు రెడ్డి, లీలావతి, చిరంజీవి, మండల పార్టీ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 34వ డివిజన్‌లో చంద్రబాబు జన్మదిన వేడుకలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బ రామయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారీ కేకలు ఏర్పాటు చేసి కట్ చేసి అక్కడ ఉన్న స్థానిక నేతలకు పార్టీ అభిమానులకు పంచిపెట్టారు. చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు అహర్నిశలు కృషి చేస్తున్నారని అలాంటి మహోన్నత వ్యక్తి మరో 20ఏళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నట్లు సింగంశెట్టి సుబ్బరామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు గుండాల గోపీనాథ్ రెడ్డి, తిరుమల కొండ కేశవులు, సురేష్ కుమార్ తిరుత్తని వేణుగోపాల్ నాయనారు జగదీష్, సూర్య ప్రకాష్, సురేందర్ రాజు 34వ డివిజన్ ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణులకు నాయం చేస్తాం - కోటా వినుత

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం అర్ధనారీశ్వర స్వామి ఆలయంలో ఎన్నో ఏళ్లుగా ఉచితంగా సేవ చేస్తూ వాయిద్య కళాకారులుగా పనిచేస్తున్న 6మంది నాయి బ్రాహ్మణులు తమకి న్యాయ బద్ధమైన జీతాలు అందించేలా చెయ్యాల ని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటాకి నాయి బ్రాహ్మణులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎండోమెంట్ కమిషనర్‌కి తమ సమస్యను తీసుకుని వెళ్లి పరిష్కరించాలని వినుతని కోరారు. తమ సమస్యను ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తా మని నాయి బ్రాహ్మణులకు వినుత కోటా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్, యుగంధర్, సాయికుమార్, హేమాద్రి, ముని కార్తిక్, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.



## డీఐజీ గోపీనాథ్‌ని కలిసిన కోటేశ్వరరావు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** విశాఖ రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్(డీఐజీ)ని ఓజిలికి చెందిన సూళూరుపేట తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కాటూరు కోటేశ్వరరావు (కోటీ) ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. డీఐజీ గోపీనాథ్ జెట్టి తన స్వగ్రామం ఓజిలి మండలం కరబల్లవోలు గ్రామానికి రావడంతో ఆయనను కలిసి శాలువా కప్పి బోకే అందించి సత్కరిం చారు. ఆయన గత వైసిపి హయాంలో తనపై అక్రమ కేసులు బనాయించడంతో వాటి నుండి విముక్తి కలిగించాలని కోరినట్లు తెలిపారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి ఓజిలి పోలీసు అధికారులతో తాను మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు కోటి తెలియజేశారు.



## రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడంలో అలుపెరగని యోధుడు చంద్రబాబు-ఎమ్మెల్యే

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలుపెరగని యూదుడిగా నిలిచిపోయారని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ విఎం థామస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన వెదురు కుప్పంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు ప్రజా సేవకు తమ జీవితాన్ని ఆయన అంకితంచేశారని, ప్రజల కోసమే నిరంతర పోరాటం సాగిస్తున్నారని ఆయన కొనియాడారు. నిత్య కృషివలుడు స్వర్ణాంధ్రప్రదేశ్ సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడుని ఆదర్శంగా తీసుకుని పలు రాష్ట్రాలు ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ఆకర్షతులైనరని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికిపాలాభిషేకం చేశారు.అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

**మొక్కలు నాటిన ఎమ్మెల్యే థామస్...** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మ దినోత్సవం పురస్కరించుకొని వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ చెట్లు నాటి నీళ్ళు పోశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్ దేవళం పేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ గుణశేఖర్, టిడిపి నాయకులు ముని చంద్రారెడ్డి, చంగల్రాయిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రవి, శ్రీరాముల రెడ్డి, శ్రీరాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొబ్బరి కాయలు కొట్టిన టీడీపీ శ్రేణులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** సీఎం నారాచంద్రబాబు నాయుడు జన్మ దినాన్ని పుర స్కరించుకొని తిరుమలలో శ్రీవేంకటేశ్వరుని అఖిలాండం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు మీడియా స్టేట్ కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ. చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా 750 కొబ్బరి కాయలను కొట్టి మొక్కులు., 7 కేజీల ఐదువందల గ్రాముల కర్పూరాన్ని వెలిగించారు. తమ అభిమాన నేత దీర్ఘాయిస్సు, టీడీపీ అధికారంలోకి వచ్చేలా చూడు గోవింద అంటూ మొక్కులు సమర్పిం చుకున్నారు.

అనంతరం టీడీపీ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు సంద ర్భంగా తిరుమలలో కొబ్బరి కాయలు కొట్టమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కి ఎనలేని కృషి చేస్తున్న చంద్రబాబుకు ఆయురారోగ్యాలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారు ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోరారు సీఎం చంద్రబాబు చేపట్టిన ప్రతి కార్యక్ర మం విజయం కావాలని ఆకాంక్షించారు. 75వ జన్మదినం సంద ర్భంగా 750 కొబ్బరి కాయలను కొట్టి మొక్కులు, 7 కేజీల ఐదు వందల గ్రాముల కర్పూరాన్ని వెలిగించామన్నారు.



## పాస్ మనోవికాస కేంద్రంలో పండ్లు పంపిణీ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యం లో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 80వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం తిరుపతిలోని పాస్ మనోవికాస్ కేంద్రంలోని పిల్లలకు అల్పాహారంతో పాటు పండ్లను పంపిణీ చేశారు. తిరుపతి బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ధన్వంత్ కుమార్ మాట్లాడుతూ ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని బ్యాంకు ఉద్యోగుల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నా రు. బ్యాంకు ఉద్యోగుల శ్రేయస్సు కోసం సర్వీస్ నిబంధనలు ద్వైపాక్షిక చర్చల ద్వారా వేతన ఒప్పందం పెన్షన్ సౌకర్యం, బ్యాంకు ల జాతీయ కరణ వంటి వాటి వెన్ను నాయకుల ఆశ్రయ సాధన కోసం ఉద్యోగుల కళ్ళల్లో ఆనందం రావాలని ఏఐబిఇఏ పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాస్కర్, నరసింహులు, జనార్ధన్, నందగోపాల్, సుమలత, రేష్మ, నిర్మల,మహేష్, పవన్, వెంకటరెడ్డి, లక్ష్మీపతి బ్యాంక్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిధులుగా పాల్గొన్న నెలవల.. ప్రజలకు దుస్తులు పంపిణి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు మండలంలోని కొత్తూరు పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యులు డా.నెలవల విజయ్ శ్రీ,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. వారు ప్రజలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణి చేసి దుస్తులు పంచారు..ఈ కార్యక్ర మంలో స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, నేలవల్లి సిద్దులయ్య నాయుడు, తెలుగు దేశం పార్టీ యువ నాయకులు పాలచురు నరేంద్ర యాదవ్,టీడీపీ సీనియర్ నాయకులు పాపాడి రాజారెడ్డి, వేలూరు హరినాయుడు,మస్తాన్ రెడ్డి,మల్లి రెడ్డి, మదన్ మోహన్‌నాయుడు, మల్లికార్జున్ రెడ్డి, వట్టికుండల శేఖర్ నాయుడు, కెవి నాయుడు, నర్రావుల మోహన్ నాయుడు, మురళి నాయుడు, నూతలపాటి ప్రసాద్ నాయుడు, ఉదయ్‌నాయుడు, తాళ్ల యుగంధర్ గౌడ్, వేలూరు రమణయ్య, అరూరు సుబ్రహ్మణ్యం, రాపూరు పరుశురాం, మెరుంచంద్ర, మేకపిల్ల రవి పాల్గొన్నారు.





## నిత్య కృషి వలుడు స్వర్ణాంధ్ర ప్రదేశ్ సృష్టికర్త

### ఎమ్మెల్యే తనయుడు వి.ఎం రాహుల్

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో మండలపార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, 49 కొత్తపల్లి మిట్టలో సూరి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుమారుడు వి.ఎం రాహుల్ పాల్గొని కెక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్య కృషి వలుడు అలుపు ఎరగని బాటసారి అని అన్నారు సీఎం 75వ వజ్రోత్సవ వేడుకలు వాడవాడలా సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గంధమనేని రాజశేఖర్ నాయుడు, ఇందిరమ్మ, మాజీ మండలాధ్య క్షుడు భాస్కర్ నాయుడుచంద్రబాబు రెడ్డి, నిరంజన్ రెడ్డి, వేమన నాయుడు, కేఎం రవి మనీ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పైనే మురళి,మోహన్ నాయుడు గురునాథం, జీవన్, సతీష్, సిద్దయ్య శెట్టి, బ్రహ్మయ్య, నోమేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ వరదయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్

**-బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ అని తెలిపారు. ఆదివారం చిత్తూరు నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో.. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభివృద్ధి హక్కుల సాధన కోసం కృషి చేసిన చిరస్మరణీయుడు అంబేద్కర్ అని అంటరాని కులాలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బలపడితే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అంబేద్కర్ గ్రహించారని పేర్కొన్నారు అటువంటి అభినవ అంబేద్కర్ను.. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అవమానాలు గురి చేయడంతో పాటు.. రాజకీయంగా కూడా ఆయనపై కక్ష సాధింపు ధోరణి అవలంబించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. అంబేద్కర్ మరణం లో సైతం.. రాజకీయం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.. అయితే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. వాజ్పేయి నేతృత్వంలో.. బాబాసాహెబ్ అంబేద్కర్ కు భారతరత్న.. ఇవ్వడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బాబు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.




# మే 8,9 తేదీల్లో తుడ టవర్స్ వాణిజ్య గదుల వేలం

**– ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తుడా టవర్స్ వాణిజ్య గదుల విక్రయాన్ని మే 8,9, తేదీల్లో ఈ వేలం నిర్వహించనున్నట్లు తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరంలోని అన్నమయ్య కూడలి వద్ద 3.60 ఎకరముల స్థలములో %+%o13 అంతస్తులతో ప్రతిష్టాత్మకంగా "తుడ టవర్స్" నిర్మిస్తున్న విషయం విదితమే. ఇందులోని నివాసయోగ్యమైన గదులకు వేలం నిర్వహించామని తెలిపారు. తుడ టవర్స్ గ్రౌండ్ ఫ్లోర్ (10 గదులు), మొదటి అంతస్తు (21 గదులు)లోని వాణిజ్య గదులను మే 8, 9 తేదిల యందు ఈ – వేలము ద్వారా అమ్ముటకు నిర్ణయించామని తెలిపారు. వాణిజ్యపు గదులు 2000 నుండి 9000 చదరపు అడుగుల విస్తీర్ణముతో నగర వాణిజ్య సముదాయములకు అత్యంత అనువైనదిగా నిర్మిస్తున్నామని తెలిపారు. వివరముల కొరకు తుడ కార్యాలయము, తుడ టవర్స్ వెబ్సైట్లు సంప్రదించవలసినదిగా ఉపాధ్యక్షులు ఆ ప్రకటనలో కోరారు.

# మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలోని ఎంఆర్ పల్లి సర్కిల్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకురాలు ఎంఆర్ పల్లి మాజీ సర్పంచ్ మమత ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ నాయకులు మబ్బు దేవ నారాయణ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ ఏపీ అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఆ భగవంతుడు



సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా సుమారు 500 నిరుపేదలకు అన్నదానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# మోకాళ్ల మెట్ల వద్ద కారు దగ్ధం: తప్పిన ప్రాణపాయం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల రెండవ ఘాట్ రోడ్డులోని మోకాళ్ల మెట్ల వద్ద కారులో చెలరేగిన మంటలు. దట్టమైన పొగ రావడంతో కారును విడిచి భయటకు వచ్చిన ప్రయాణికులు. సెకండ్ల వ్యవధిలో భారీగా చెలరేగిన మంటలు. నిమిషాల వ్యవధిలో అగ్నికి ఆహుతి అయిన కారు. క్షణాల్లో ఘటన స్థలంకు చేరుకుని మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన అగ్నిమాపక సిబ్బంది. రెండవ ఘాట్ రోడ్డులో భారీ ట్రాఫిక్ జామ్ అయింది.

# తిరుపతిలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను తిరుపతిలో తెలుగుదేశం, జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు టిడిపి అభిమానులు ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల చంద్రబాబు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు అన్నదాన కార్యక్రమాలు పార్టీ నాయకులు నిర్వహించారు. టౌన్ క్లబ్ సర్కిల్, శ్రవణం ప్రాజెక్టు, ఆర్టీసీ బస్టాండ్, ముత్యాల రెడ్డి పల్లి సర్కిల్, వైకుంఠపురం ఆర్చ్,అలిపిరి గోశాల, టిడిపి తిరుపతి పార్లమెంట్ కార్యాలయంతో పాటు పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు పార్టీ నాయకులు నిర్వహించారు. కూటమి పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌లు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లోనే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక లెజెండ్ అని కొనియాడారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎప్పుడూ ఎల్లప్పుడూ





ఉండాలని మరెన్నో జన్మదిన వేడుకలను జరుపు కోవాలని వారు కోరారు. దేశంలోనే గొప్ప పరిపాలన దక్షిత కలిగిన గొప్ప మహా నాయకుడు అని, మరో 20 ఏళ్లు రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించేలా సీఎంగా కొనసాగాలని కోరారు. రాష్ట్ర ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు తప్పించే గొప్ప నాయకుడు అన్నారు. ఆయన ముందు చూపు వల్లే హైదరాబాదు, సైబరాబాద్ దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. తిరుపతితో ఆయనకు ఎంతో విడదీయ రాని బంధం ఉందని, తిరుపతిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత ఒక చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ వేడుకల్లో టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, శాప్ చైర్మన్ రవినాయుడు, పుష్పావతి యాదవ్, బుల్లెట్ రమణ, పులిగోరు మురళీకృష్ణారెడ్డి, ఊకా విజయకుమార్, రుద్రకోటి సదాశివం, ఒట్టి కుంట చిన్నబాబు, ఆర్ సి మునికృష్ణ, కంకణాల రజనీకాంత్ నాయుడు, నైనార్ మహేష్ యాదవ్, జనసేన రాజా రెడ్డి, సింగంశెట్టి సుబ్బరామయ్య, యశ్వంత్ రెడ్డి, శంకర్ యాదవ్, చెంపకూరు రాజయ్య, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినం వేడుకలు

**– పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి దగ్గర నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానంలో పనిచేస్తున్న సెక్యూరిటీ. స్వీపర్స్ కు బొజ్జల సుధీర్ రెడ్డి. బొజ్జల బృందమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేయడం జరిగింది. తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం సుబ్బయ్య ఆధ్వర్యంలో పట్టణం గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్ పంచడం జరిగింది. ప్రభుత్వ హాస్పిటల్ సమీపంలో అన్న క్యాంటీన్ దగ్గర పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో 1000 మందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. పట్టణం బీసీ బాలికల వసతి సముదాయంలో నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ ను బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు. 18 వవార్డు మాజీ కౌన్సిలర్ డాబీనివేదిత మోరే, ఉమేష్ రావు మోరే ఆధ్వర్యంలో జయరామరావు వీధిలో ప్రత్యేక ప్రతిభావంతులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా చంద్రబాబునాయుడుకి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. 24 వవార్డు మాజీ కౌన్సిలర్ బీమల మునికృష్ణ, మిత్ర బృందం సిద్దులయ్య, అనుదీప్ చిన్న: సుబ్బు. శ్రీనివాసులు చిన్న, నాదముని, భారతకుమార్, రాజశేఖర్ ఆధ్వర్యంలో గాలి గోపురం దగ్గర 75 కేజీలు భారీ కేక్ కట్ చేయడం జరిగింది. బ్రిడ్జి సమీపంలో అన్నా





క్యాంటీన్ దగ్గర పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పోలూరు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. నక్కల కాలువ దగ్గర శ్రీకాళహస్తి పట్టణ మార్వాడిలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# నేడు పలమనేరు ఆర్‌డిఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**– చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** నేడు పలమనేరు ఆర్ డి ఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలమనేరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల కొరకు ప్రత్యేకంగా ఏప్రిల్ 21న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కేంద్రంలో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ప్రపంచం మెచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**- జాతీయ బీసీ సంక్షేమ దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం...**
**- ఘనంగా చంద్రబాబు జన్మదినోత్సవ వేడుక..**

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** ప్రపంచ మెచ్చిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర బీసీ విభాగ ఉపాధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం పేర్కొన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ఏ ఎస్ ఎం మున్సిపల్ కాంప్లెక్స్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఉద్దేశించి షణ్ముగం మాట్లాడుతూ మెచ్చిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి పేరు ప్రఖ్యాతలు గాంచిన మహా నాయకుడు అని అన్నారు. అపర చాణిక్యుని లాగా అనుకున్న పథకాలను రాష్ట్ర ప్రజల కోసం అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయి ముద్ర వేసుకున్న ముఖ్యమంత్రి కూడా ఆయనేనని అన్నారు. కేవలం రాష్ట్రాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే ముఖ్యమంత్రులు దేశంలో అరుదుగా ఉంటారని అయితే నిరంతర శ్రామికుని గా రాష్ట్ర అభివృద్ధి కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం అహర్నిశలు శ్రమిస్తూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్నారని. మంచి విజన్ తో ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని దేశంలోని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపే సందర్భం ఆనతి కాలంలోనే ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు రవీంద్ర రాజు, ఫస్ట్ రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు సి వి ప్రతాప్, సంఘ రాష్ట్ర కార్యదర్శి హరిబాబు, గుర్రప్ప, రమేష్ మహిళా ఉపాధ్యాయురాలు చంద్రమ్మ, కుసుమ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేఅమర్

**పలమనేరు మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లి మండలంలో ఆదివారం జరిగిన అమ్మవారి పూజలలో పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని తీర్థం గ్రామంలో మూడేళ్ళకోసారి అత్యంత వైభవంగా జరిగే శ్రీశ్రీ ధనకోటి గంగమ్మ జాతర ఆదివారం ఘనంగా జరిగింది. జాతరకు హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని వేడుకున్నారు. అదే విధంగా పెద్ద చల్లారిగుంట పంచాయతీ పరిధిలోని శ్రీ కామిదొడ్డి గంగమ్మ జాతర సైతం కన్నుల పండుగగా సాగింది. మండల టీడీపీ నేతలతో కలసి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా అమ్మవారి చల్లని చూపు మనపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి లతో పాటు గంగవరం మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, జనసేన నాయకులు దిలీప్ కుమార్, నాగరాజు, శివ, నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## నారాయణగిరి షెడ్లలో అదనపు ఈఓ తణిఖీలు



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో శ్రీవారి దర్శనానికి దాదాపు 20 గంటల సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో నారాయణగిరి షెడ్ల వద్ద టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదివారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. క్యూలైన్లలో భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులు ఇబ్బంది పడకుండా నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేయాలని ఆదేశించారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, హరీంద్రనాథ్, వీజీవో సురేంద్ర, క్యాటరింగ్ ఆఫీసర్ శాస్త్రి ఇతర అధికారులు పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా అన్నదానానికి రూ.44 లక్షల విరాళం



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 పుట్టినరోజు సందర్భంగా తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఒక రోజు అన్న ప్రసాద వితరణకు భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ రూ.44 లక్షలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి దాతతో కలిసి అన్న ప్రసాద కేంద్రంలో భక్తులకు అన్న ప్రసాదాలను స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా అన్న ప్రసాదాల రుచి, నాణ్యతపై నెల్లూరు, గుంటూరు, హైదరాబాద్, కర్నూలు భక్తుల నుండి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులందరూ రుచి, నాణ్యత అద్భుతంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో రాజేంద్ర, వీజీవో సురేంద్ర, అన్నప్రసాదాల ప్రత్యేక అధికారి శాస్త్రీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు ప్రధాన లక్ష్యం

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు ప్రధాన లక్షమని టిడిపి జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. ఆదివారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు నగరం లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు సీఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, సీనియర్ నాయకులు చంద్రప్రకాష్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత తదితరులు 75 కేజీల కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వి.సురేంద్ర కుమార్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, అరుణ, జయ చంద్ర నాయుడు, మనోహర్ నాయుడు , రాజశేఖర్, వెంకటేష్ యాదవ్, డివిజన్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి చంద్రబాబు నాయుడు స్ఫూర్తి ప్రదాత

**-ఆయుష్షు, ఆరోగ్యం, అధికారం నిండు నూరేళ్లు ఇవ్వాలని దేవుళ్లను ప్రార్థిస్తున్నా**
**-చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**-చిత్తూరులో ఘనంగా సీఎం నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు**
**-ట్రై సైకిల్లు, తోపుడు బండ్లు, ఈ-ఆటోలు పంపిణీ**

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు చిత్తూరులో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు నగరంలో వివి ప్రాంతాల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేయగా సాయంత్రం నగరంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ భవన్ లో జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. తెదేపా కార్యకర్తలు, నాయకులు, ఉమ్మడి పార్టీల నాయకులు కలిసి ఎమ్మెల్యే భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ స్థాయి నాయకుడిగా ఎదగారని.. ఇతర రాష్ట్రాల్లోనూ ఆయన గురించి గొప్పగా చెబుతున్నారని చెప్పారు. జిల్లాలోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, శ్రీకాళహస్తీశ్వరుడు చంద్రబాబు గారికి నిండు నూరేళ్లు ఆయుష్షు ఆరోగ్యం అధికారాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు సీఎంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా వెలుగొందుతుందన్నారు. అభివృద్ధి పనుల్లో నాకు ముఖ్యమంత్రి స్ఫూర్తిగా నిలిచారని.. 75 ఏళ్ల వయసు లోనూ ఎంతో చురుగ్గా ప్రజల కోసం కష్టపడుతున్నారన్నారు. సీఎంని చూస్తూ.. ఆయన మార్గదర్శకంలో రాజకీయాల్లోకి వచ్చానని.. ఆయన స్ఫూర్తితోనే చిత్తూరు నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీఎం నేతృత్వంలో చిత్తూరు నగరాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

**చంద్రబాబు జన్మదినం. పేదలకు వరం**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన పురస్కరించుకొని నగరం లోని పేదలకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బాసటగా నిలిచారు. తన సొంత నిధులతో పేదల జీవన ప్రమాణాల పెంచేందుకు వీలుగా వ్యాపార అభివృద్ధికి అండగా నిలిచారు. ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 50 మంది పేదలకు తోపుడు బండ్లు, 20 మందికి టిఫిన్ బండ్లు, 9 మందికి ఎలక్ట్రానిక్ ఆటోలు, ఆరుగురికి ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే గారు చేసిన ఈ సాయం తమ జీవితాల్లో ఎంతో వెలుగు నింపుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా నాయకులు చంద్ర ప్రకాష్, కొదండ యాదవ్, జయచంద్ర నాయుడు, సుబ్బానాయుడు, అనిల్, పీటర్, హేమాద్రి నాయుడు, మోహన్ రాజ్, మెషాక్ నియోజకవర్గానికి చెందిన బ్లాక్, డివిజన్, క్లస్టర్, పంచాయతీ ఇన్చార్జులు, కార్పరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఉమ్మడి పార్టీల నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రారంభమైన మిస్టర్ గోల్డెన్ తమిళనాడు ఓపెన్ బాడీ బిల్డర్ ఛాంపియన్ షిప్ పోటీలు

### -ప్రారంభించిన డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆదివారం చెన్నై మైలాపూర్ లోని మౌంట్ పోర్ట్ ఆడిటోరియం నందు"మిస్టర్ గోల్డెన్ తమిళనాడు ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్"పోటీలను ఆల్ ఇండియా గోల్డెన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్




ముఖ్యఅతిథిగా విచ్చేసి,ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రనుజన్ ఇంటర్నేషనల్ సంస్థ ఈ పోటీలను స్పాన్సర్ చేయడం చాలా సంతోషం అన్నారు.మెన్స్ బాడీ బిల్డింగ్ ఉమెన్స్ బాడీ బిల్డింగ్ మెన్స్ క్లాసిక్ ఫిజిక్స్ మెన్స్ ఫిజిక్ మోడలింగ్‌తో పాటు, 55 కేజీల కేటగిరి, 60 కేజీల కేటగిరి, 65,70,75,80,85,90 కేజీలు, ఆ పైబడిన కేటగిరీలకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రనజాస్ ప్రోడక్ట్ ను ప్రవీణ్ ఆవిష్కరించారు. ఈ పోటీలలో విజేతలకు బహుమతులుగా వివిధ కంపెనీల కారులు,మోటార్ సైకిల్లు, అలాగే అత్యధిక నగదును బహుమతులుగా ప్రకటించడంతో ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో గోల్డెన్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ తో పాటు,ప్రధాన కార్యదర్శి జీవీ. బాబు,మాజీ మిస్టర్ ఇండియా మునియప్పన్,కోశాధికారి దినేష్ కుమార్,కే.సురేష్,,అనూజ్ సోనీ (మహారాష్ట్ర), విశర్బాన్(కేరళ), సత్యం, బిజి. బాబు, అఖిల్ బాబు,గౌరీ శంకర్ (ఒరిస్సా), సత్యం బిజి (కర్ణాటక),ఆర్.బి.సురేష్ బాబు, ప్రనుజస్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ ట్రస్ట్ ఈఆర్.షణ్ముగం, దినేష్ కుమార్, లక్ష్మీ దినేష్ తదితరులు పాల్గొన్నారు. **తత**

## ఘనంగా ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ ఆదివారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబుకు చిత్తూరు పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షుడు కాజూరు శ్రీనివాసులు , టిడిపి జిల్లా సాంస్కృతిక విభాగం ఉపాధ్యక్షుడు రమేష్, టిడిపి మైనారిటీ సెల్ నగర అధ్యక్షుడు అన్సర్, కోకో జిల్లా కార్యదర్శి శరత్, పారిశ్రామిక వేత్త రాకేష్, నాయకులు గజేంద్ర, పవన్, మహేష్, గంగాధర్, సిరాజ్, కృష్ణ, నూరుద్దీన్, ఎంపీ కార్యాలయం సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వేసవికాలం ఎండల దృష్ట్యా నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఆమరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు ఇంచార్జి కమిషనర్ ఆమరయ్య తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## ప్రజా శ్రేయస్సు కోసం నిరంతర శ్రమిస్తున్న శ్రామికుడు సీఎం చంద్రబాబు

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్: ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న నవ యువ నాయకుడు, అమరావతి రూపశిల్పి, రాజనీతిజ్ఞుడు, యువతకు స్ఫూర్తి , ప్రజా శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం ఉదయం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గృహంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు.

## ట్రామా కేర్ సెంటర్, హాస్పిటల్‌ను ప్రారంభించిన కలెక్టర్



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి మంగళం రోడ్డులోని రమి గెస్ట్ లైన్ సమీపలో, తిరుపతి ట్రామా కేర్ సెంటర్, హాస్పిటల్‌ను బోర్డు సర్టిఫైడ్ సర్జన్ పిల్లల ఆర్థోపెడిక్ సర్జన్ డా. దుర్గాప్రసాద్ వల్లేరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కలిసి ప్రారంభించారు, డా. దుర్గాప్రసాద్ వల్లేరి బోర్డు సర్టిఫైడ్ ట్రామా సర్జన్ పిల్లల ఆర్థోపెడిక్ సర్జన్‌గా డా. సురేఖ వెల్లల- ప్లాస్టిక్ కాస్మోటిక్ సర్జన్ ఇద్దరూ కోయంబత్తూరులోని ప్రఖ్యాత గంగా హాస్పిటల్లో శిక్షణ పొందారు. ఈ ఆసుపత్రి ద్వారా 24 గంటలు అత్యవసర సేవలు, ప్లాస్టిక్ రికన్స్ట్రక్షన్, అన్ని రకాల కాస్మోటిక్స్ మొదటిసారిగా ఫిమేల్ ప్లాస్టిక్ సర్జరీ శస్త్ర చికిత్సలు అత్యాధునిక సౌకర్యాలతో అందిస్తున్న సేవలను డాక్టర్ను అడిగి తెలుసుకుని వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇంకా మెరుగైన వైద్య సేవలు రోగులకు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేసుకు న్న వారికి సభ్యత్వ కార్డు తెలుగుదేశం పార్టీ మండల ముస్లిం మైనార్టీ నాయకుడు సాబీర్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి కార్డులు పంపిణీ చేస్తారన్నారు. టీడీపీ బూత్ కమిటీ అధ్యక్షులు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు దస్తగిరి నియాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్‌సి పురంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అంబేడ్కర్ కూడలి వద్ద ఆదివారం ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 సంవత్సరం వేడుకలు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనే భారీ కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. అదేవిధంగా బాణ సంచాలను కాల్చుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అలాగే 500 మందికి పైగా ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని నిర్మాణం ఒక నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని, ముందుచూపుతోనే ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదులో ఐటీ రంగాన్ని తెచ్చి ప్రపంచంలో ఒక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, కొరహరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, ధనంజీలు రెడ్డి, బాబు యాదవ్, కోటేశ్వర్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, జవాది ప్రకాష్ యాదవ్, సిద్దయ్య యాదవ్, నాగార్జున యాదవ్,విజయ్ కుమార్ రెడ్డి, రూపు రాయల్, రమణారెడ్డి, కేసులు రెడ్డి, వెంకటేష్ నాయుడు, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆదివారం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహణ కార్డెన్ అండ్ సెర్చ్ లో భాగంగా 203 వాహనములు తనిఖీ చేయగా అందులో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 36 వాహనాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది జరిగింది. శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ చేసిన జిల్లా పోలీసులు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితుల పై ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీలు చేశారు శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు చేసి, సత్ప్రవర్తనతో జీవించాలని కౌన్సిలింగ్ చేశారు. స్థానికులతో సమాజంలో జరిగే నేరాలపై, సైబర్ క్రైమ్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు వాటి పర్యవసానాలు, నూతన చట్టాలు, రహదారి భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, హెల్మెట్ ధరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రేణిగుంట సబ్ డివిజన్ రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గల దొడ్ల మిట్ట వద్ద 20 వాహనములు తనిఖీ చేయగా అందులో ఒక ద్విచక్ర వాహనములను సీజ్ చేయడం జరిగింది. శ్రీకాళహస్తి సబ్ డివిజన్ శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు ద్విచక్ర వాహనాలు, నాయుడుపేట సబ్ డివిజన్ సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఈస్ట్ హరిజనవాడ మన్నారు పోలూరు నందు , నాలుగు ద్విచక్ర వాహనా లను సీజ్ చేశారు. గూడూరు సబ్ డివిజన్ వెంకటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల జగనన్న కాలనీ నందు 11 ద్విచక్ర వాహనములను, 05 ఆటోలు సీజ్ చేశారు. గూడూరు సబ్ డివిజన్ వాకాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బిసి కాలనీ నందు 07 ద్విచక్ర వాహనాలు 01 ఆటో సీజ్ చేశారు. అనంతరం స్థానికులతో సమావేశమై స్థానిక సమస్యల గురించి తెలుసుకున్నారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 80999 99977 కు లేదా డైల్ 100 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్రాల పట్ల జాగ్రత్త అవసరం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** మానవ శరీరంలో అత్యంత ప్రధానమైనవి నేత్రాలని, అలాంటి నేత్రాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించి కంటిని కాపాడుకోవాలని సురేంద్ర కంటి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎస్ సురేంద్ర తెలిపారు. శ్రీబాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సురేంద్ర కంటి హాస్పిటల్ సహకారంతో ఆదివారం యూత్ హాస్టల్లో మెకానికులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మెకానిక్స్, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ మెకానిక్ వృత్తిలో నిత్యం శ్రమించే కార్మికులకు తమ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య సదుపాయాల అందించి వారి కంటి ఆరోగ్య పరీక్షలకు తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సెక్రటరీ వివిఎస్ హరిప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ చందు, ట్రెజరర్ ఎస్ షఫీ, జాయింట్ సెక్రెటరీ వి ఆనంద్, సలహాదారుడు ఏ ఎమ్ గోపి, కమిటీ సభ్యులు మధు కుమార్ ప్రసాద్ జాకీర్ గోపి విశ్వనాథ్ తో పాటు వ్యవస్థాపకులు ఎన్ఆర్ భాష, కృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదినం కార్వేటి నగరం మేజర్ పంచాయతీ గాండ్ల మిట్ట కుదలి వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్ ఆ పార్టీ నాయకులు భారీ కేకును కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ ప్రధాన కార్యదర్శి, రాజేందర్ రెడ్డి, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి జనార్దన్ రాజు, చిత్తూరు జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరావు, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, పట్టణ అధ్యక్షులు జగన్నాథం,రమేష్, బూత్ కమిటీ సురేష్ రాజు, అన్నా రెడ్డి హేమంత్ రెడ్డి, మాజీ డిఎల్ డి హెచ్ చైర్మన్ తిరుమలనాద్ , వాసుదేవ రెడ్డి, అన్నా రెడ్డి రమేష్ రెడ్డి, చంద్రమౌళి, రాధాకృష్ణ యాదవ్, సోమశేఖర్ యాదవ్, జయ శంకర్ నాయుడు, కుమార్, మాజీ ఉపాధ్యక్షులు రవికుమార్, యువత అధ్యక్షుడు మురళి, చంగల్ రాయులు, సోమశేఖర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పెద్ద కనపర్తి మహా కుంభాభిషేకానికి విరాళం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి గ్రామ ఆలయంలో నిర్వహించే మహా కుంభాభిషేకానికి జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా ఆదివారం 10వేలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ విరాళం స్వీకరించారు. విరాళం అందచేసిన వినుత కోటాకు వారు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాల్లో చంద్రబాబు ఒక లెజెండ్

**- ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు**

**- మాజీ సర్పంచ్ మమత ఆధ్వర్యంలో వెయ్యి మందికి అన్నదానం...**



**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** భారతదేశ రాజకీయాల్లోనే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక లెజెండ్ అని ముత్యాలరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ బోయనపాటి మమత చౌదరి కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను మాజీ సర్పంచ్ మమత చౌదరి ఆధ్వర్యంలో ఆదివారం ఎంఆర్ పల్లి సర్కిల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు పేరిట భారీ కేకును ఏర్పాటు చేసి ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఎప్పుడు ఎల్లప్పుడూ ఉండాలని పార్టీ నేతల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మబ్బు దేవనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కుమార్ వెయ్యి మంది పేదలకు మాజీ సర్పంచ్ మమత ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మన్యం శ్రీనివాసులు, కృష్ణ యాదవ్, ఏపీ నాయుడు, బాల రమేష్, బాబు రాజేంద్రప్రసాద్, ప్రవీణ్, మస్తానీ, తులసిరెడ్డి, నిరంజన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు సింగమాలలో శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో మునిరాజా నాయుడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మురళీ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని వీరభద్ర స్వామికి అభిషేకాలు, అర్చనలు జరిపించారు. అనంతరం భారీ కేక్ ను కట్ చేసి గ్రామస్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవి, గుర్రప్ప, జగదీశ్వరయ్య, సింగమాల సునీల్, చింతగింజల సునీల్, ఉన్నం గోవర్ధన్ నాయుడు, కమల్ కుమార్, శేషమ నాయుడు, వసంత నాయుడు, మోహన్ నాయుడు, నాని, చంద్రకళ, గజలక్ష్మి, సుప్రియ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు : మాజీ ఎమ్మెల్యే మనోహర్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజలకు సుపరిపాలన అందించడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న విజన్ ఉన్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని చిత్తూరు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ పేర్కొన్నారు. ఆది వారం నగరం లోని స్థానిక గిరింపేట సర్కిల్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను టీడీపీ సీనియర్ నాయకులు శంకర్, 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ భారీ కేక్ కట్ చేసి పలువురకు పంచి పెట్టారు. అనంతరం 500 మంది కి అన్నదానం చేశారు. తదనంతరం మీడియాతో మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ కళ నాయకుడని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వడ్డారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీంద్ర రాజు, ఆ సంఘం నాయకులు హరి, కుసుమ, బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## తిరుచ్చిపై వేణుగోపాల స్వామి విహారం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం లో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో వసంతోత్స వాల్లో భాగంగా రెండవ రోజు స్వామివారు చురుచి తిరుచి తిరుచ్చి పై పురవీధుల్లో ఘనం గా విహరించారు. మధ్యాహ్న ఆలయంలో ఉత్సవమూర్తులకు స్నాపన తిరుమంజనం, పాలు పెరుగు తేనె హరిద్రవం, పసుపు చందనం కూడిన స్వామి వారికి నిర్వహించారు. తిరుచిపై స్వామివారి ఉంచి అలంకరించి ఊరేగించారు. స్వామివారికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాలకు ఏఈఓ రవి, ఆలయ అధికారి సురేష్ కుమార్, ప్రధాన అర్చకులు గోపాలచార్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి పరిశీలకులు



**సత్యవేడు, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీకాళహస్తి బస్టాప్ వద్ద టిడిపి మండలాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, సమన్వయకర్త డాక్టర్ శ్రీపతి బాబు చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. వేసవి తీవ్రత అధికమైన నేపథ్యంలో పార్టీ మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి చలివేంద్రం ఏర్పాటుపై దృష్టి సారించారు. ఇందులో భాగంగానే శ్రీకాళహస్తి బస్టాప్ వద్ద ఫ్రిడ్జ్ తో పాటు మినరల్ వాటర్ను ఏర్పాటు చేశారు. ఇక్కడ బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులకు, పాదచారులకు గొంతు తడపడానికి సురక్షితమైన తాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి చెప్పారు. వేసవి ఉన్నంతవరకు చలివేంద్రం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ మస్తాన్, బాలరాజు, దాము రాజు, హేమభూషణం, షణ్ముగం, సురేంద్ర, ప్రభాకర్ రెడ్డి, గుర్రప్ప జనసేన మండల అధ్యక్షుడు రూపేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శిరసనంబేడులో సీయం జన్మదిన వేడుకలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని శిరసనం బేడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి నివాసం వద్ద జన్మదిన వేడుకలు జరిగాయి. వేలూరు మురళి కృష్ణా రెడ్డి తనయుడు తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు , కె. ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, వేలూరు కళ్యాణ్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. చంద్రబాబు నాయుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శిరసనంబేడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గుంటపూడి పెంచలయ్య, యువత కుంపటి సునీల్, చెంచు కృష్ణ, నరసింహులు, మదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**సూళ్లూరుపేట మేజర్, న్యూస్:** పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్ ఆద్వర్యంలో ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సంబరాలను తెలుగు దేశం కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతి దులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. ఎన్. విజయశ్రీ పాల్గొన్నారు. ముందుగా జన్మ దిన కేక్‌ను కట్ చేసి నాయుకులకు, కార్యకర్తలకు, అభిమానులుకు, పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు మెచ్చిన నాయుకుడు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పుట్టి న రోజు పండుగను జరుపుకోవడం నా యొక్క అద్రుష్టంగా బావిస్తున్నాను. ఆయన నిండు నూరెళ్ళు ఆరోగ్యం గా ఉండాలని దేవున్ని కోరుకుంటున్నారు. పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు, పంపిణి చేశారు. పేదలకు చీరలు, పంచి పెట్టారు. వాకి చర్ల రమేష్, ఆధ్వర్యంలో చెంగాళమ్మ ఆలయం లో 75 కొళ్ళ టం కాయలను కొట్టి అనంతరం హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా ఆలయ ప్రాంగణంలో అన్న దానం చేశారు. ఈ కార్య గ్రామంలో జిల్లా తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిది తిరు మూరు సుదాకర్ రెడ్డి, జిల్లా తెలుగు దేశం అధ్యక్షులు కండల రావు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కొక్కు శంకరయ్య, పార్ధసారథి, పేరుమాళ్ళు, బుజ్జ, కిషోర్, సురీష్, నాయుడు, మాధవ నాయుడు. అభిమానులు. కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆదర్శ నాయకుడు చంద్రబాబు : ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్

**- ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు**



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలం, పి.కొత్తకోట గల ప్రభుత్వ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రజానేత, అభివృద్ధి యోధుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ హాజరై, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ "దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన చంద్రబాబు ప్రతి విద్యార్థికి ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. విజ్ఞానమే శక్తి అని నమ్మిన ఆయన, విద్యార్థుల భవిష్యత్తుకి బంగారు బాటలు వేసారు" అని అన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి గ్రామీణ ప్రాంతం నుండి చదువుకుని నారా చంద్రబాబు నాయుడు ఇంత స్థాయికి ఎదరిగారన్నారు. "ఒక మంచి నాయకుడిని చూసి ప్రేరణ పొందే వయసు ఇదని, చంద్రబాబు ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని, దాని కోసం కృషి చేయాలని తెలియజేశారు. చంద్రబాబు నాయుడు మూడుసార్లు ఉమ్మడి రాష్ట్ర సీఎంగా పనిచేసే ప్రస్తుతం నాలుగవసారి సీఎంగా పనిచేస్తున్నాడని నాలుగు సార్లు సీఎంగా పని చేసిన వ్యక్తి మన చంద్రబాబుని ఏ రాష్ట్రంలో నాలుగు సార్లు సీఎం అయిన వ్యక్తులు లేరని ఆయన కొనియాడారు. చంద్రబాబు నాయుడు ఒక విజన్ తో పని చేస్తున్నారని, ముందుచూపుతో విద్యార్థుల అభివృద్ధి కోసం టెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాడని తెలిపారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ప్రజలు అభివృద్ధి చెందాలనేదే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియూసీ రాష్ట్ర కార్యదర్శి యువరాజుల నాయుడు, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి, చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగారపు గోపి, బిజెపి మండల అధ్యక్షుడు ప్రసాద్, ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, టిడిపి నాయకులు చంద్రబాబు, గుంటూరు మురళి నాయుడు, నేతాజీ నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు 75వ జన్మదిన సందర్భంగా
## 250 మందికి ఉచిత కంటి పరీక్షలు

**- 58 మందికి ఉచిత కంటి ఆపరేషన్లుకు ఎంపిక**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఎమ్మెల్యే, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కుప్పం సాయిమాతా సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారిచే ఆదివారం ప్రభుత్వ బాలుర హై స్కూల్లో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి దాదాపు 250 మంది కంటి రోగులు రాగా వారిలో 58 మందికి కంటి ఆపరేషన్ గాను బెంగళూరుకి పంపించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వారికి భగవంతుడు సుఖ సంతోషాలను, ఆయు రారోగ్యాలు ప్రసాదించి ఇంకా మరిన్ని మంచి కార్యక్రమాల్లో మన రాష్ట్రానికి మన కుప్పంకి మంచి భవిష్యత్ ను అందిస్తారని భగవం తుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ శాంతారామ్, గోపీనాథ్, శ్రీనివాసులు, సర్పంచ్ సంతోష్, శ్రీకాంత్, సాయి మాత సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు, శంకర కంటి ఆసుపత్రి వైద్య బృందం శివ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర కృషివలుడు బాబుకు అండగా నిలుద్దాం

**- మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** సీఎం చంద్ర బాబు నాయుడు 75వ జన్మదినం వేడుకలు శ్రీకాళహస్తిలో మాజీ శాసన సభ్యులు ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎస్సీవీ నాయుడు స్వగృహంలో 75 కేజీలు చంద్రబాబు జన్మదినం కేకును ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే సత్రవాడ ముని రామయ్యతో కలిసి ఎస్సీవీ నాయుడు చంద్రబాబు జన్మదినం కేకును కట్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాజీ ఎమ్మెల్యేలు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినం కేకును పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. మాజీ ఎమ్మెల్యే ముని రామయ్య మాట్లాడుతూ 18 గంటలు నిరంతరం కష్టపడుతున్న దార్శినికుడైన చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉంటారని ఎల్లవేళలా బాబు నాయకత్వాన్ని బలపరుద్దాం అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గురుదశరథన్ , గోగినేని భాస్కర్ నాయుడు, నారాయణ యాదవ్, మాజీ కౌన్సిలర్లు అంజూరు సుధాకర్, ప్రసాద్ నాయుడు, సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, మాజీ సర్పంచ్ హరి నాయుడు, ఢిల్లీ ప్రతాప్, చందు, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, నాయకులు కిలారి శ్రీనివాసులు నాయుడు, రఘురాం, కిషోర్, కయ్యూరు శివ, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి అలిపిరిపాదాల మండపం వద్ద ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సందర్భంగా ఘనంగా నిర్వహించడం జరిగిందనిఅఖిల భారతీయ యాదవ కుల రాష్ట్ర అధ్యక్షులు శంకర్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలిపిరిపాదాల మండపంఎదుట ఉన్న అఖిలాండడం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి సీఎం చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీఎం ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుతూ 501 కొబ్బరికాయలు కొట్టడం జరిగిందన్నారు. అలాగే రైల్వేకాలనీ, చెన్నారెడ్డి కాలనీ, పలుచోట్లకేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం అలుపెరగని పోరాట యోధుడు ముఖ్యమంత్రి అని గుర్తు చేశారు. మార్గం మనందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయన అడుగుజాడల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం మనమందరం పాలు పంచుకుందామని తెలియజేశారు. ప్రజాదరణ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు అని తెలిపారు. బడుగు బలహీన వర్గాల జీవితాలలో చిరస్థాయిగా నిలిచిపోయే వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. ఒక గొప్ప నాయకుడు ఆదర్శంగా తీసుకుని పార్టీలో పని చేయడంఅదృష్టంగాభావిస్తున్నాను. నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జోష్ ప్రాపర్టీ అధినేత ఈశ్వర్ ప్రకాష్, హరి, నెల్లూరు దిలీప్, నవీన్, చారు హాసన్, సాయి, శీను, కృష్ణ,యువత తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జిలపై పోలీసు దాడులు...



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట పట్టణ ప్రాంతంలో రద్దీగా ఉన్న లాడ్జీలను ఆదివారం సూళ్లూరుపేట సిఐ. మురళి కృష్ణ, ఆధ్వర్యంలో ఎస్సై. బ్రహ్మ నాయుడు మెరుపు దాడులు నిర్వహించారు. లాడ్జీ యజమానులు వద్ద ఉన్న రికార్డులను క్షున్నంగా పరిశీలించారు. అనంతరం లాడ్జీ లో ఉన్న కొంత మందికి సంబంధించిన వారి వద్ద ఉన్న ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. లాడ్జీలు నిర్వహించే యజమానులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించవద్దని సూచించారు. ముఖ్యంగా కొత్త వారు వచ్చినపుడు వారి పూర్తి సమాచారం సేకరించి మీకు వారిపై అనుమానం కలిగినపుడు పోలీసులకు సమాచారం తెలియ పరచాలన్నారు.

# భగ్గు మంటున్న వంట గ్యాస్ మంట

**(మొదటిపేజీ తరువాయి)**

వరకు అదనంగా గ్యాస్‌కు చెల్లించాలంటే కష్టం. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని. కేంద్రం పెంచిన ధరను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని వినియోగదారులు గళం విప్పుతున్నారు,

చాలీచాలని జీతాలతో, పూట గడవని పరిస్థితుల్లో నిత్యవసర వస్తువులు అమాంతంగా పెరగడం వల్ల భవిష్యత్తులో వారి కుటుంబాలు ఎలా బ్రతకాలో అనే భయాందోళనలతో కొట్టుమెట్టాడుతున్నారు, ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం అంతంత మాత్రమే గత ప్రభుత్వంలో చాలా పథకాలు వరకు ఉన్నాయి , ఏదో రకంగా లబ్ది పొందేవాళ్ళం కానీ ఇప్పుడు వచ్చిన ప్రభుత్వంలో మాకు ఇంతవరకు ఏ రకంగాను లబ్ధి పొందడం లేదు, ఇకనైనా ప్రభుత్వాలు మంచి ఆలోచనలతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాల మనగడకు మంచి మార్గదర్శకాలను ప్రజలకు ఉపయోగ పడేవిదంగా చాడాలని ఆశపడుతున్నాము,

**పట్టించుకోని కూటమి ప్రభుత్వం..** కేంద్రం గ్యాస్ ధర ఏకంగా రూ.50 పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నుంచి కనీస స్పందన కరువైంది. రాష్ట్ర పరిధిలో నియంత్రించేందుకు ముందుకు రాకపోవడంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం పెంచిన భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాగే పెంచుతూ పోతే రాను రాను వంట ఎలా వండుకోవాలని ప్రశ్నిస్తున్నారు. గ్యాస్‌ధరతో పాటు పెట్రోల్, డీజిల్ లీటర్ ఎక్సైజ్ సుంకం కింద రూ.2 పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసు కుంది. అయితే ఈభారం వాహనదారులపై పడదని, ఇంధనాల రిటైల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు ఉండదని ఆయిల్ కంపెనీలు పేర్కొన్నా భవిష్యత్తులో ప్రజలపై భారం తప్పదన్న సంకేతాలు వ్యక్తమవుతున్నాయి.

**డెలివరీ బాయ్.. పైసల్‌కు డిమాండ్**

ఇది ఇలా ఉంటే గ్యాస్ సిలిండర్ ను ఇంటికి తెచ్చి ఇచ్చే డెలివరీ బాయ్ గ్యాస్ ను డెలివరీ చేసిన తర్వాత గ్యాస్ బిల్ అమౌంట్ కాకుండా అదనంగా కొంత డబ్బును అడుగుతాడు. అతనికి కానీ డబ్బులు ఇవ్వకపోతే వచ్చే నెలలో సమయానికి రాడు, అతనితో రచ్చ చేస్తే సిలిండర్లు లేవు అంటాడు, స్టాకు వచ్చాక తెచ్చి ఇస్తామంటాడు, ఈ పంచాయతీ అంతా ఎందుకని బిల్లుతోపాటు కొంత డబ్బులను డెలివరీ బాయ్‌కి ఇవ్వక తప్పదు మరీ

**రోశి, గృహిణి తిరుపతి**





నిత్యవసర వస్తువులు వంట నూనె తదితర ధరలు పెరగడంతో సామాన్యడు కొనలేని పరిస్థితి తలెత్తింది. ఇలాంటి తరుణం లో గ్యాస్‌పై రూ.50 పెరగడంతో మరిన్ని ఇబ్బందులు తప్పవన్న అభిప్రాయు వెల్లడవుతోంది. నలుగురున్న ఒక మధ్య తరగతి కుటుంబానికి ఒక్క సిలిండర్ రెండు నెలల వరకు వినియోగించుకోవచ్చు. అంటే ఏడాదికి 6 సిలిండర్లు అవసరం అయితాయి. ఈ లెక్క ప్రకారం ఒక కుటుంబం ఏడాదికి అదనంగా రూ.300 చెల్లించాల్సి వస్తోంది.

**తేజోవతి గృహిణి,**
**చెన్నారెడ్డి కాలనీ, తిరుపతి**

గత సంవత్సరంతో పోల్చి చూస్తే నిత్యవసర సరుకుల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. 25కేజీలు బియ్యం బస్తా తీసుకోవాంటే రూ.1700 నుంచి రూ:2000 వరకు ఖర్చు పెట్టాల్సిందే. అదే కూరగాయలు విషయానికొస్తే ఏ రకమైన కూరగాయలు కేజీ ఎత్తుకున్న రూ:80 నుంచి రూ.100ల పైమాటే దానికి తోడు పిల్లల్ని చదివించాలంటే అధిక ఫీజులు, ఇక ఇంటి అద్దెలు విషయంగా పోతే ఇంటి ఓనర్స్ మనుషులను బట్టి అద్దెచెపుతారు. ఇలా ఒక సామాన్య కుటుంబం ఇన్ని కష్టాలను భరిస్తూ బిడ్డలను సాకడం అంటే మధ్య తరగతి కుటుంబాలు చిత్రహింసలు పడాల్సిందే మరీ.

**ద్రాక్ష వేణి గృహిణి, తిరుపతి**





## ఆశయ సాధకులు ముఖ్యమంత్రి చంద్రబాబు

**బీసీ సంక్షేమ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమ**

**32వ డివిజన్‌లో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు**

చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్: అనుకున్న ఆశయాన్ని అనుకున్నదే తడువుగా సాధించే ఏకైక మహోన్నత వ్యక్తి తమ పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి బెల్లం సతీష్ ,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, 32వ డివిజన్ టిడిపి నాయకురాలు ఎన్.హేమావతిలు పేర్కొన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నేతృత్వంలో స్థానిక 32వ డివిజన్ నందు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను 32వ డివిజన్ వార్డు కార్యకర్తలు, ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆశయాలు అందరికీ ఉంటుందని ఆశయాలను సాధించేందుకు పలు విధాలుగా ప్రయత్నాలు చేసేవారు చాలామంది ఉంటారని అయితే రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా తమ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలాంటి ఆశయాలు నిర్ణయించుకున్న ఆశయాలను అనుకున్నదే తడవుగా తక్షణం ఆశయాన్ని సాధించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. దేశ విదేశాల్లో బడా బడా కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ నిరుద్యోగ సమస్యను తీరుస్తున్నారన్నారు. అప్పుల కుప్పగా ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుండి బయటికి తీసుకురావడానికి ఆయన చేస్తున్న కృషి అమోఘం అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల్లో చిరస్థాయి స్థానాన్ని కైవసం చేసుకున్న ఏకైక నేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీలకు అతీతంగా యావత్ రాష్ట్ర ప్రజలు తన ప్రజలైన ని భావించి ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికి అందించే విధంగా ఆయన చేస్తున్న పనితీరు చేయిస్తున్న పనులు రాష్ట్ర ప్రజలే కాకుండా ఇతర రాష్ట్ర ప్రజలు కూడా హర్షిస్తున్నారని ఆమె తెలిపారు. గత పాలనలో అతలాకుతలంగా ఉన్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్న ఘనత కూడా ముఖ్యమంత్రి దక్కుతుందన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో తమ శాసనసభ్యులకు గురజాల జగన్మోహన్ నియోజకవర్గంలో కానీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. నగరంలో ఎక్కడ ఏ ఎలాంటి సమస్య ఉత్పన్నమైన తక్షణం ఆ సమస్యను పరిష్కరించేందుకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు వారంలో ఒకరోజు ప్రతి బుధవారం ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని మొదటగా ప్రారంభించింది తమ శాసన సభ్యులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీకి సంబంధించి శీను, శివయ్య, మోహన్ కుమార్, రమేష్ రెడ్డి, రవి కుమార్, హేమగిరి ,హర్షవర్ధన్, సాయి, గోపి, మీనా, రమ, గిరిజ, అమ్ము పాల్గొన్నారు.

## కోతలగుంట దళిత కాలనీ వాసులపై తేనెటీగల దాడి

**20 మందికి గాయాలు-భయం గుప్పెట్లో గ్రామస్తులు**

**పరిస్థితిని సమీక్షించిన ఎంపీడీఓ, ఎస్ఐ**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కోతలగుంట దళిత కాలనీ వాసులపై తేనెటీగలు దాడి చేయగా 20 మందికి పైగా గాయపడిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది.స్థానికులు, బాధితుల కథనం మేరకు గ్రామానికి సమీపంలో నివాసాలు ఉంటున్న ప్రాంతానికి సమీపంలో పెద్ద ఎత్తున తేనె తుట్టెలు ఉన్నాయి.గత రెండు రోజులుగా ఇక్కడికి సమీపంలో జెసిబిలతో పనులు చేస్తుండడంతో పెద్ద ఎత్తున శబ్దాలు రావడంతో ఒక్కసారిగా తేనెటీగలు గ్రామస్తులపై దాడి చేసి, గాయపరిచినట్లు స్థానికులు తెలిపారు. శనివారం ఒక్కరోజే







చిన్నారులు, మహిళలతో సహా 20 మందికి పైగా విచక్షణ రహితంగా దాడి చేయడంతో గాయపడినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన జ్ఞానం ఆదెమ్మ, ప్రసన్న, జ్ఞానం వెంకటరమణయ్య, గౌతమి, వంశీ, కనుపూరు నరసయ్య, సుందరయ్య, గుణపాడుకు చెందిన అనులతోపాటు పలువురికి గాయాలైనట్లు తెలిపారు.వీధిలో ఆటాడుకుంటున్న చిన్నారులు పలువురు తేనెటీగల దాడిలో గాయపడ్డారన్నారు. ఆదివారం ఉదయం మరోమారు పెద్ద ఎత్తున తేనెటీగలు రావడంతో పరుగులు పెట్టి, తలుపులు మూసుకొని ఇంట్లోనే బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నామని మేజర్‌న్యూస్‌కు తెలిపారు. స్థానిక అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. గాయాలపాలైన వారు స్థానిక ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేసుకున్నామన్న పలువురు కూలీ ద్వారా జీవనం సాగించే తాము వైద్య ఖర్చులకు స్తోమత లేని కుటుంబాలకు అండగా అధికారులు స్పందించి, సహాయక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. తేనెటీగల దాడిలో గాయపడ్డ వారికి వైద్యంతో పాటు, సహాయ, సహకారాలందించాలని బహుజన ఐక్య వేదిక తిరుపతి జిల్లా కన్వీనర్ డివి కృష్ణయ్య డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఎస్ఐ చిన్న బలరామయ్యలు కోతలగుంట దళితవాడలో పర్యటించి, స్థానికులు భయాందోళనలు గురి కావద్దని ధైర్యం చెప్పి, భరోసా కల్పించి, పరిస్థితిని సమీక్షించారు. తేనెటీగల తుట్టెలను తొలగించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేశారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## మూడు వర్గాలుగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**సత్యవేడు మేజర్ న్యూస్:** పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో పార్టీ నేతలు మూడు ముక్కలాటకు తెరలేపారు. ఆదివారం పట్టణంలో పలుచోట్ల చంద్రబాబు జన్మదిన వేడుకలను ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు పార్టీనేతలు జరుపుకోవడంపై సత్యవేడులో పార్టీ ఐక్యత ప్రశ్నార్థకంగా మారుస్తోంది. పార్టీ కార్యక్రమాలు ఏదైనా సరే పార్టీ శ్రేణులు అందరూ కలసి జరుపుకోవాల్సింది పోయి వర్గాలుగా విడిపోయి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల కార్యకర్తల్లో అసంతృప్తి వ్యక్తమౌతోంది. ఇందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు సైతం మూడు వర్గాలుగా విడిపోయి జరుపుకోవడంపై విమర్శలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో తొలత పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద మండల టిడిపి అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకలు చంద్రశేఖర్ నాయుడు,సమన్వయకర్త డాక్టర్ శ్రీపతి బాబు ముఖ్య అతిథులుగా విచ్చేయగా చంద్రబాబు జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. టిడిపి నాయకులు మస్తాన్,లోకయ్య రెడ్డి,బాలరాజు,దామురాజు, హేమభూషణం,జడేరిబాబు,ప్రభాకర్ రెడ్డి,ధనశేఖర్, కుబేద్రన్, గణేష్, షణ్ముగం, మునిరత్నం,పయనీ, జయరాంశెట్టి, చంగయ్యస్వామి, బాబుల్, జనసేన మండల అధ్యక్షుడు రూపేష్ కుమార్ తదితరుల నేతల మధ్య పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి చంద్రబాబు జన్మదిన సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలను గుర్తించి నిర్ణయం తీసుకునే పరిపాలన దక్షుడు చంద్రబాబు నాయుడు అని చెప్పారు. తదనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు రొట్టెలను పంచిపెట్టారు. చంద్రబాబు జన్మదిన వేడుకలు పురస్కరించుకుని పుర ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఇదే తరహాలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద మరో వర్గం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించారు. టిడిపి నాయకులు శివయ్య,నరేంద్ర,శివకుమార్,చౌదరి,పామాంజి వాసు, పృధ్వి,జడేరిబాబు,ఈశ్వరయ్య,భూపాల్నాయుడు, కోనయ్య,దిలీప్,శోభ,లోకయ్య రెడ్డి తదితరులు కేక్ కట్ చేసి పుర ప్రజలకు పంచిపెట్టారు. పైగా చంద్రబాబు జన్మదిన వేడుకలు నేపథ్యంలో అన్నదానం చేశారు. అయితే గాంధీ విగ్రహం వద్ద పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొందరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగిన బాబు జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. ఇక మూడో వర్గం పట్టణంలోనే గాంధీ విగ్రహం వద్ద చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఇక్కడ కూడా టిడిపి నాయకులు బాల సుందరంరెడ్డి,మురళి( చికెన్ చిన్న) లోకయ్య రెడ్డి,అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ,శివానందం గణేష్ ధనశేఖర్ జడేరి బాబు జనసేననాయకుడు బాలమురళీకృష్ణ,బిజెపి నాయకుడు బండారు మోహన్ బాబు తదితరులు చంద్రబాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి బాబు జన్మదిన సంబరాలను జరుపుకున్నారు. ఈ క్రమంలో పుర ప్రజలకు అన్నదానం చేశారు.

## అన్నదానానికి విరాళం

**ఏర్పేడు, మేజర్న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి పుట్టినరోజు సందర్భంగా శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు దేవస్థానం అన్నదానంనకు 5116 విరాళం అందించారు. రమేష్ అంబిక 5116 చెల్లించారు. వారికి శ్రీ పరశురామేశ్వర స్వామి ఆశీస్సులు కలగాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి రామచంద్ర రెడ్డి కోరారు.



## ధర్మరాజుల ఆలయానికి రూ.65 వేల ఆదాయం

**కార్వేటినగరం ( మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఆలయ భూములు మరియు ఆలయ వద్ద ఉన్న చింత చెట్టు వేలంపాట ద్వారా ఆలయానికి 65000 ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్ తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఈ వేలం పాట ఏడాదికి మాత్రమే ఉంటుందని తెలిపారు.

## చంద్రబాబు ముందు చూపుతోనే యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

**- రజనీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో 1000 మంది కి అన్నదానం...**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతోనే రాష్ట్రంలోనే నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తున్నాయని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75 వ జన్మదిన వేడుకలను తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద సుమారు వెయ్యి మంది అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమానికి తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. రజనీకాంత్ నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాలలో ఒక లెజెండ్ అని, గొప్ప పరిపాలన దక్షత కలిగిన మహానేత అని పేర్కొన్నారు. మరో 20 ఏళ్లు రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించేలా ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షించారు. రిజినరీ అనే పదానికి నిలువెత్తు నిదర్శనం చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు ఎప్పుడు, ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని



ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు చెప్పారు. 2047 నాటికి దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంటుందని చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారడం ఖాయమన్నారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నాయకులు కోరారు. ఈ అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సూరా సుధాకర్ రెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చిన్నబాబు, ఈతమాకుల హేమంత్ యాదవ్ దొడ్డ రెడ్డి ప్రకాష్, గాలి పవన్ చౌదరి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై "మేడే" స్ఫూర్తితో ఉద్యమిద్దాం..

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** 139వ "మే డే" స్ఫూర్తితో కార్మికులు, కర్షకులు, ప్రజలు ఐక్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పి.వెంకటరత్నం పిలుపునిచ్చారు. ఆదివారం తిరుపతి నారాయణపురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో 139వ మే డే కరపత్రాలను సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పి. వెంకటరత్నం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని




కట్టు బానిసలుగా మార్చే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్,బిజెపి సర్కార్ తెచ్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాటం తీవ్రతరం చేయాలని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్,స్కీం రంగ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత,పిఎఫ్, ఈఎస్ఐ,పెన్షన్,ఇతర చట్టబద్ధ హక్కులను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాలను ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మే 1న తిరుపతిలో జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు తిరుపతి నగర కన్వీనర్ లోకేష్, పి ఓ డబ్ల్యు జిల్లా కన్వీనర్ అరుణ,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తిరుపతి నగర అధ్యక్షురాలు సుజాత,కార్యదర్శి నాగరత్న, ఆశ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షురాలు రాణి, నాయకురాలు శాంతి,రేఖ,లక్ష్మీ కళ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**- తెలుగుదేశం నేత రెడ్డివారి గురవారెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణ కర్త నవ్యాంధ్ర నిర్మాత అమరావతి సృష్టికర్త జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వజన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి సూర్య భగవాన్ ఆలయంలో ఆదివారం నారా చంద్రబాబునాయుడు పేరు మీద ప్రత్యేక అభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర అధికార రెడ్డి వారి గురువారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నారా చంద్రబాబునాయుడు పేరుమీద ప్రత్యేకంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి మృత్యుంజయ వద్దా చంద్రబాబు నాయుడుకి అన్ని విధాల శ్రేయస్సు కలగాలని ఈ జన్మదినం వారికి మంచి జరగాలని రాష్ట్రానికి వారి ద్వారా మంచి జరగాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార



ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి తో పాటు రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయుడు గుమ్మడిపూడి దశరదాచారి సీనియర్ నాయకులు పేట బాలాజీ రెడ్డి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పార్లమెంటు యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య పట్టణ కార్యనిర్వక కార్యదర్శి వజ్రం కిషోర్ పార్టీ నాయకులు చంద్ర రెడ్డి సోమశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు రాష్ట్రానికే కాదు దేశానికే ఓ వరం

**ఓజిలి, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం రాత్రి పగలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి సంపూర్ణ ఆయుష్షును, ఆనందాన్ని ఇవ్వాలనితెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్ )ఆత్మగౌరవాన్ని ఇస్తే, సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలుగు జాతికి ఆత్మ విశ్వాసాన్ని నింపారని సీఎం నారా చంద్రబాబు నాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో వారి అడుగుజాడల్లో నడిచి నియోజకవర్గమండల, గ్రామాల ,కార్యకర్తలు రాష్ట్రాభివృద్ధికి కృషిచేయాలనిపిలుపిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా కుంగిపోయిఅభివృద్ధి అగమ్యగోచరంగా తయారైశాంతి భద్రతలు క్షీణించిపోయిన ఒక రాష్ట్రప్రగతిని పునరుజ్జీవింపచే యడం సీఎం చంద్రబాబు లాంటి దార్శనికునికి మాత్రమే సాధ్యం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యద్దల ధనంజయరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా రాజుపాలెం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యద్దల ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన పుట్టిన రోజు వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు భగవంతుడు నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో, శిరిడి సాయిబాబా , అల్లా, జీసస్ భగవంతుని ఆశీస్సులతో సంతోషంగా జీవించాలన్నారు.

**-చంద్రబాబు ఒక వ్యక్తి కాదు.. ఒక వ్యవస్థ**

**తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మల్లికార్జున్ రెడ్డి**

చంద్రబాబు నాయుడు అంటే ఒకటే వ్యక్తి కాదని ఒక వ్యవస్థని అభివృద్ధికి



చిరునామా సీఎం నారా చంద్రబాబునాయుడు అని ఓజిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు.

**-రాష్ట్ర ప్రగతి సీఎం నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం**

**రాజుపాలెం ఆయకట్టు ప్రెసిడెంట్ శ్రీపతి ఏడుకొండలు**

నిరంతర అనితర యోధుడు చంద్రబాబు నాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అడుగుజాడల్లో మనం నడవాలని రాజుపాలెం ఆయకట్టు ప్రెసిడెంట్ శ్రీపతి ఏడుకొండలు పిలుపిచ్చారు. ముందుగా సీఎం నారా చంద్రబాబునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని, కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుతున్న నేత సీఎం నారా చంద్రబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యద్దల ధనుంజయ రెడ్డి,పి. సురేంద్ర రెడ్డి, ఓజిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, రాజుపాలెం ఆయకట్టు ప్రెసిడెంట్ శ్రీపతి ఏడుకొండలు వి. గోపాల్ రెడ్డి,బి. శ్రీనివాసులు రెడ్డి, అశోక్ , శ్రీను, శ్రీహరి, వెంకటేష్, రాజుపాలెం తెలుగుదేశం పార్టీ యువత తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పలమనేరుకు విచ్చేసిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఏ )స్టేట్ ప్రెసిడెంట్ డా.జి.నంద కిషోర్

**పలమనేరు మేజర్ న్యూస్:** పట్టణంలోని సాయిరామ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మీటింగ్ కు స్టేట్ ప్రెసిడెంట్ గా డా.జి.నంద కిషోర్ స్టేట్ జెనరల్ సెక్రటరీ గా డా.యం.సుభాష్ చంద్రబోస్, అలాగే పలమనేరు ప్రెసిడెంట్ గా డా.ఇ.యుగంధర్, హాజరు అయ్యారు. డా.నంద కిషోర్ మాట్లాడుతూ.... ప్రైవేట్ హాస్పిటల్ వ్యవస్థలో జరుగుతున్న మార్పులు గురించి, అలాగే పి.ఎం.పి.ఎస్ వల్ల వస్తున్న సమస్యల గురించి మాట్లాడుతూ..... ఆర్ ఎం పి ఎస్ దగ్గర ఎంత వరకు పరిమితమైన వైద్యం తీసుకోవాలో ప్రజలుకు అవగాహన కల్పించాలని ప్రభుత్వంను కోరారు. అలాగే పలమనేరు ప్రెసిడెంట్ డా.ఇ.యుగంధర్, మాట్లాడుతూ.....ప్రజలకు ఆరోగ్యం పైన అవగాహన కల్పించే సేవలు త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని, ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఈ వేసవి కాలంలో ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా.మమత రాణి, డా.సునీల్, డా.నాగ మల్లీశ్వర్, డా.నాగరాజ్, డా.ఖలీల్, డా.తరంగిణి, డా. శారద, డా.అనీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన

**పలమనేరు మేజర్ న్యూస్:** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చివరి రోజు 20వ తేదీ ఆదివారం ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించి అగ్నిమాపక పరికరాలు ఉపయోగాలు వివరించి కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి పి మనోగరన్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం

**మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు**

**ఓజిలి లో ఘనంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు**

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఓజిలి బస్టాండ్ సెంటర్లో మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓజిలి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు పాల్గొన్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు పేరుకే 75 సంవత్సరాలు కానీ ఆయన రోజుకు 18 గంటలసేపు శ్రమించే ఒక విజన్ ఉన్న నాయకుడని మాలాంటి యువతకు ఆయన మార్గదర్శకుడని ఆయన అడుగుజాడల్లో మేము నడుస్తామని సందర్భంగా తెలియజేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు భగవంతుడు నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో, శిరిడి సాయిబాబా , అల్లా, జీసస్ భగవంతుని ఆశీస్సులతో సంతోషంగా జీవించాలని రాష్ట్రాన్ని మరో 30 ఏళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగాలని చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పాడి వెంకటస్వామి యాదవ్,తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, పాదర్తి ప్రకాష్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు పవిత్ర రెడ్డి, ప్రభాకర్ నాయుడు, డాక్టర్ దార అంకయ్య, శ్రీనివాసరావు, కార్తిక్ రాజు, కొండూరు. శంకర్ రాజు, అమరేంద్ర యాదవ్, పురుషోత్తం రాజు, పాదర్తి కిరణ్ కుమార్ నాయుడు, రఫీ, సుధాకర్ రెడ్డి, నాగయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయస్థాయిలో నిర్వహించిన కథల పోటీలకు బహుమతులు

**పలమనేరు మేజర్ న్యూస్:** మలిశెట్టి సీతారామ్ స్మారక సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ కవి కథా రచయిత జుజ్జూరి వేణుకు ప్రముఖ సినీ దర్శకులు (అంకురం ఫేమ్) సి. ఉమామహేశ్వరరావు కు ఎమ్మెస్సార్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులు మలిశెట్టి శ్యాంప్రసాద్ అందించారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన సాహిత్య కార్యక్రమంలో మూడు పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. ప్రముఖ రచయితలు వాడ్రేవు చిన వీరభద్రుడు, యాకూబ్, విశ్వరుషి వాసిలి వసంత కుమార్,కె.పి అశోక్ కుమార్, వి రాజా రాం మోహన్ రావు, దర్శకులు ఉమామహేశ్వరరావు, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత రమేష్ కార్తీక్ నాయక్, ప్రముఖ జర్నలిస్ట్, సాహితీవేత్త తాడి ప్రకాష్, నందిగం కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జాతీయస్థాయిలో నిర్వహించిన కథల పోటీలో బహుమతి పొందిన కథలతో 'కథా ప్రపంచం 2024' కథా సంకలనాన్ని వాడ్రేవు చిన వీరభద్రుడు,జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి నవల 'సాక్షాత్కారం'ను వాసిలి వసంత కుమార్, పలమనేరు బాలాజీ 'లోపలేదో కదులుతున్నట్టు' కవితా సంపుటిని సినీ దర్శకులు



ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. ఎమ్మీ్వ రామిరెడ్డి వేమూరి సత్యనారాయణ రోహిణి వంజారి గండికోట వారిజ,నళిని ఎర్ర, సమ్మెట ఉమాదేవి, స్కై బాబా, ఆర్టిస్ట్ అన్వర్, ఆశారాజు, రవి శేఖర్ రెడ్డి, ఎమ్మెస్ నాయుడు, పాల కోడేటి సత్యనారాయణ, పి. శ్రీనివాస గౌడ్, ఎస్వీ కృష్ణ, సంహితా నాయుడు,చీకోలు సుందరయ్య, ఆర్టీసీ జి.శ్రీనివాస,గడియారం విజయసారథి, సుజనా సుధాకర్, తదితర రచయితలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అపోలో పరిశ్రమ వద్ద ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**సత్యవేడు మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర ప్రదేశ్ సృష్టికర్త, నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాత, విజనరీ లీడర్ మాన్యశ్రీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను, ఆయన పదిమందికి జీవనోపాధి కల్పించిన తిరుపతి జిల్లా చిన్నపాండూరు అపోలో పరిశ్రమ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని తెదేపా సత్యవేడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ శ్రీపతిబాబు, పరిశీలకులు సత్యవేడు చంద్రుడు -చంద్రశేఖర్ నాయుడు లు పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం అపోలో పరిశ్రమ వద్ద తెలుగు తమ్ముళ్ళు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసిన



శ్రీపతిబాబు, సత్యవేడు చంద్రుడు , సిఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు తమ్ముళ్ళ నడుమ కోలాహలంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను ఊరువాడ, వాడ వాడల కేక్ లను కట్ చేసి ప్రజలు పెద్ద పండుగలా జరుపుకున్నారని అన్నారు.ఒక అపోలో, హీరో పరిశ్రమలతో పాటు శ్రీసిటీ పరిశ్రమలను తీసుకుని వచ్చి సత్యవేడు నియోజకవర్గ పరిధిలో వేలాది మందికి ఉపాధి కల్పించి, పేదల పక్షాన నిలబడ్డ పార్టీ, నిబద్ధత గల పేదల పార్టీ, తెలుగుదేశం పార్టీ గా వారు చెప్పుకొచ్చారు. గతంలో వైసిపి హయాంలో ఏఒక్క సంక్షేమ పథకాన్ని ఏర్పాటు చేయలేదని, ప్రజలకు డబ్బులిచ్చి సోమరులను చేశారని కానీ తెలుగుదేశం పార్టీ పేదలకు ఉద్యోగాలిచ్చి ఉపాధిని కల్పించిందని , పేదల పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని కో ఆర్డినేటర్ శ్రీపతి తెలిపారు.సత్యవేడు నియోజకవర్గంలో ఏ సమస్య అయినా, అభివృద్ధి అయినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సత్యవేడు చంద్రుడుగా ప్రజల్లో, నాయకుల్లో చెరగని అభిమానాన్ని సంపాదించుకున్న చంద్రశేఖర్ నాయుడు కు శ్రీపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**పలమనేరు మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు, సి ఏం,చంద్రబాబు జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేరు ఏరియా ఆసుపత్రిలోని రోగులకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు ఆధ్వర్యంలో పండ్లు రొట్టెలు పాలు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలోని టవర్ క్లాక్ వద్దనున్న క్యాంటీన్ ఎదుట భారీ కేకును కట్ చేసి పలువురికి పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ,గంగవరం మండలం పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, పలమనేరు రూరల్ పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు,కౌన్సిలర్ కిరణ్ కుమార్, మహిళా విభాగం నాయకురాలు ప్రమీల, స్వాతి లు చంద్రబాబు సేవలను కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర



కీలకమైందని ఆయన నిండు నూరేళ్లు హాయిగా సుఖ సంతోషాలతో రాణించాలని ఆయన అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ, నాయకులు గిరి, సుబ్రహ్మణ్యం గౌడు, బిఆర్సి కుమార్,సుధాకర్, రవి,లోకేష్, చిన్ని, జేవీఎస్ ప్రమీల, భాస్కర్, సుబ్బ నాగయ్య, మదన్, శ్రీధర్, మంజు, వీరప్ప,రూరల్ గణేష్, శ్రీనివాసులు, నాయకులు, గంగవరం మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర సాధన శ్రీ నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యం

**బుచ్చినాయుడుకండ్రిగ మేజర్న్యూస్:** స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన శ్రీ నారా చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమని బుచ్చి నాయుడు కండ్రిగ మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ చంద్రబాబు నాయుడు పేరిట జన్మదిన సందర్భంగా కేక్ ను కట్ చేసి అందరకీ పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. తదుపరి పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి శ్రీ చంద్రబాబు నాయుడు చల్లగా ఉండాలని వారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా బుచ్చి నాయుడు కండ్రిగ బస్టాండ్ వద్ద ఉన్న అన్నదానం చేశారు ఈ కార్యక్రమం లో చెంచురమా నాయుడు టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనీ విజయవంతం చేశారు.

